


https://www.tholikranthidaily.in
TEL TEL - 12281

# తొలిక్రాంతి

మన గొంతుకకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక..

హైదరాబాద్
శుక్రవారం
14-03-2025

వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 158
పేజీలు: 04

Published From: Hyderabad
Editor: Malothu Chandrakala




# తెలంగాణ కేసీఆర్ సొత్తు కాదు

- బీజేపీ తెలంగాణ వ్యతిరేక శక్తులను దింపాలని చూస్తోంది
- ఎమ్మెల్సీ విజయశాంతి

హైదరాబాద్ ప్రతినిధి, మార్చ్13-(తొలి క్రాంతి):
తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ సొత్తు కాదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి మండిపడ్డారు. గాంధీ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో ఆమె తీవ్ర స్థాయిలో స్పందించారు. విజయశాంతి మాట్లాడుతూ, "ఆ రోజుల్లో టీడీపీ మంత్రి పదవి ఇవ్వకపోవడంతోనే కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఎత్తుకున్నారు" అని వ్యాఖ్యానించారు. తాను తెలంగాణ కోసం పోరాడుతున్నప్పుడు కేసీఆర్ మాత్రం టీడీపీలో ఉన్నారని గుర్తుచేశారు. "నా తల్లి తెలంగాణ పార్టీని విలీనం చేయమని కేసీఆరే నన్ను ఒత్తిడి చేశారు. పార్లమెంటులో తెలంగాణ కోసం ఇద్దరమే పోరాడిన సమయంలో ఆయన మాత్రం ఎందుకు వెనక్కి తగ్గారు?" అని ప్రశ్నించారు. "కేవలం దొరల ఓట్లు తెచ్చుకోవడం వల్లే కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగారా?" అని విజయశాంతి ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలకు గౌరవం ఇవ్వడం కేసీఆర్ నేర్చుకోవాలని సూచించారు. "తెలంగాణ 1200 మంది అమరుల త్యాగఫలితంగా సాధించాం. తెలంగాణ రాష్ట్రం ఒక్క కేసీఆర్ వల్ల రాలేదు" అని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ, "ఉద్యమకారులను తొక్కేసిన ఘన చరిత్ర ఆయనదే" అని విజయశాంతి ధ్వజమెత్తారు. తాను ఆస్తులు అమ్ముకుని తెలంగాణ కోసం పోరాడితే, కేసీఆర్ మాత్రం ఉద్యమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ కేవలం 10 ఏళ్లలో 7 లక్షల కోట్ల అప్పులో ఎలా కూరుకుపోయింది?" అని ప్రశ్నించారు. రాష్ట్రానికి తెచ్చిన అప్పులు ఏం చేశారో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే కేసీఆర్‌ను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బీజేపీ తెలంగాణ వ్యతిరేక శక్తులను దింపాలని చూస్తోందని, మళ్లీ "దొరా బాంచన్ నీ కాళ్లు మొక్కుతా" అనే పరిస్థితిని తీసుకురాబోతోందని విమర్శించారు. (తరువాయి 2లో..)

# హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్ చేస్తాం

- మిస్ వరల్డ్ 2025 సహా మెగా ఈవెంట్లకు తెలంగాణ ఆతిథ్యం
- అంతర్జాతీయంగా తెలంగాణ బ్రాండ్
- తెలంగాణ అభివృద్ధికి మరో ముందడుగు
- తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా కేంద్ర సహాయం అవసరం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, మార్చ్13-(తొలి క్రాంతి):
**హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో** నిలిపేందుకు, తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ పవర్‌హౌస్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర విదేశాంగ మంత్రి డా.ఎస్.జైశంకర్‌ను కలుసుకుని రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలకు కేంద్ర సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 2025లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ ఈవెంట్లకు కేంద్రం నుంచి లాజిస్టికల్, దౌత్యపరమైన మద్దతు కావాలని ఆయన అభ్యర్థించారు. ఈ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత కలిగిన నాలుగు ప్రధాన ఈవెంట్లను ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా అందాల పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించడం ద్వారా నగరాన్ని అంతర్జాతీయ వేడుకలకు హబ్‌గా మార్చే అవకాశముందని పేర్కొన్నారు. ఈవెంట్ ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడంతోపాటు, ప్రపంచ స్థాయి పరిశోధకులు, టెక్ దిగ్గజాలు హైదరాబాద్‌కు ఆకర్షితులయ్యే అవకాశం ఉందని తెలిపారు. దేశీ, అంతర్జాతీయ వ్యాపార ప్రముఖులను ఆహ్వానించి, పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో నిర్వహించే ఈవెంట్ తెలంగాణ పెట్టుబడుల హబ్‌గా ఎదగడానికి కీలకమవుతుందని వివరించారు. తెలంగాణ అనిమేషన్, గేమింగ్, వి ఎఫ్ ఎక్స్ రంగాల్లో ఉన్న అసాధారణ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఈ వేడుక నిర్వహిస్తామని, దీని ద్వారా యువతకు కొత్త అవకాశాలు దక్కనున్నాయని సీఎం వివరించారు. (తరువాయి 2లో..)



## కేసీఆర్‌కు దమ్ముంటే అసెంబ్లీలో

# చర్చకు రావాలి

- కిషన్ రెడ్డి రాష్ట్రానికి రావలసినవి పట్టించుకోవడం లేదు
- నేను హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కేంద్రం నుంచి అడగటం లేదు
- కాంగ్రెస్ హామీలు అమలవుతున్నాయ్
- ప్రజలకు నిజాలు చెప్పడమే నా విధానం
- డీలిమిటేషన్ దక్షిణాదికి అన్యాయం
- హైదరాబాద్ మెట్రోగేమ్ ఛేంజర్

న్యూఢిల్లీ, మార్చ్13-(తొలి క్రాంతి):
**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి** ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో భారత్ సమ్మిట్ నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతుందని, ఇందుకు సంబంధించిన అంశాలపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రితో చర్చించనున్నట్లు వెల్లడించారు. డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణ భారత రాష్ట్రాలను అన్యాయంగా కుదించేలా ఉందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో జరిగే అఖిలపక్ష సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరుకావాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ అభివృద్ధికి కేంద్ర మంత్రులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు రేవంత్ స్పష్టం చేశారు. నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపులు కూడా అందులో భాగమేనన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు నిజాలను చెప్పే విధానమే తన పాలనగా సీఎం పేర్కొన్నారు. అప్పులపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర అభివృద్ధికి (తరువాయి 2లో..)



## భవిష్యత్తులో కరవు

# సమస్య తీరనుంది

- యాతాలకుంట టన్నెల్ వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు
- మార్చి చివరి నాటికి రైతు భరోసా నిధుల జమ
- సత్తుపల్లి నియోజవర్గం రోల్ మోడల్‌గా నిలుస్తుంది
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

సత్తుపల్లి, మార్చి 13-(తొలి క్రాంతి):
యాతాలకుంట టన్నెల్ పనులు వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం, మంత్రి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌తో కలిసి టన్నెల్ పనులను స్వయంగా ట్రాక్టర్ నడిపి పరిశీలించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుని సత్తుపల్లి నియోజకవర్గాన్ని సాగునీటి సమస్యల నుండి విముక్తి చేయాలని (తరువాయి 2లో..)





## తెలంగాణలో 5ఎమ్మెల్సీ స్థానాలు

# ఏకగ్రీవం

- కాంగ్రెస్ నుండి ముగ్గురు, బీఆర్ఎస్, సీపీఐ నుండి ఒక్కొక్కరు చొప్పున ఏకగ్రీవం
- ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటన

హైదరాబాద్ ప్రతినిధి, మార్చ్13-(తొలి క్రాంతి):
తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో మొత్తం ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలవడంతో పోటీ లేకుండానే అభ్యర్థుల ఎన్నిక (తరువాయి 2లో..)

## ప్రశ్నిస్తే.. తట్టుకోలేక

# సస్పెన్షన్

- జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తే.. తట్టుకోలేక సస్పెన్షన్
- సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరసన
- స్పీకర్‌ను ఉద్దేశించి అగౌరవంగా ఏమీ మాట్లాడలేదు
- నిబంధనలకు విరుద్ధంగా సభలో మాట్లాడలేదు
- ప్రజల గళాన్ని మూసే ప్రయత్నం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2



తొలిక్రాంతి



# ప్రశ్నిస్తే.. తట్టుకోలేక సస్పెన్షన్



**హైదరాబాద్ బ్యూరో, మార్చ్13-(తొలి క్రాంతి):** బీఆర్ఎస్ శాసనసభ్యుడు జగదీశ్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయడంపై తీవ్ర రాజకీయ దుమారం రేగింది. ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసనలు చేపట్టారు. సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆందోళన సభలో అనని మాటలు అన్నట్టుగా చిత్రీకరించి తప్పుడు ఆరోపణల ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై వేటు వేసిందని బీఆర్ఎస్ ఆరోపించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, ప్రజల సమస్యలను లేవనెత్తకుండా మా గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారు. గవర్నర్ ప్రసంగంలోని అసత్యాలను ఎత్తి చూపినందుకు జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం దుర్మార్గం. మేము ప్రతిపక్ష హక్కులను కాపాడుకునేందుకు పోరాడుతాం," అని తెలిపారు. ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించిన బీఆర్ఎస్, రేపు అన్ని నియోజకవర్గాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయనున్నట్లు తెలిపారు. కేటీఆర్ ఆరోపణలు చేస్తూ, "సభను ఐదు గంటలు వాయిదా వేసి ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. సస్పెన్షన్‌కు ముందు జగదీశ్ రెడ్డికి వివరణ చెప్పే అవకాశం కూడా ఇవ్వలేదు. ఇది ప్రభుత్వ అసహనం, నియంతృత్వ పోకడకు నిదర్శనం," అని మండిపడ్డారు. "ఒక గొంతును నొక్కితే ప్రశ్నలు ఆగవు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసలు ముసుగును గుర్తించారు. 20% కమీషన్లు ఢిల్లీకి పంపడం తప్ప, ప్రజలకు మేలు చేయాలని ఈ ప్రభుత్వం ఆలోచించడం లేదు. ప్రజల కోర్టులో తప్పకుండా శిక్ష పడుతుంది," అని కేటీఆర్ హెచ్చరించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌ను కలిసి ప్రతిష్టంభన తొలగించేందుకు అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలని సూచించినట్లు కేటీఆర్ తెలిపారు. "సభ సజావుగా సాగాలని మేము కోరుకుంటున్నాం. కానీ ప్రభుత్వ నిరంకుశ వైఖరి ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారింది," అని ఆయన అన్నారు.

### కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాటం

బీఆర్ఎస్ శాసనసభ సమావేశాల్లో ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నిస్తుందని, అందుకే తమ గొంతును నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. భవిష్యత్తులో ప్రజలు దీని గురించి ఖచ్చితంగా సమాధానం అడుగుతారని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.

# అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు

- సస్పెన్షన్ కాదు.. ప్రతిపక్షంపై కుట్ర
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోన్న కాంగ్రెస్
- దళితుల హక్కులపై కాంగ్రెస్ మోసం
- ప్రజాస్వామ్యం కాపాడాల్సిన అవసరం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



**హైదరాబాద్, మార్చ్13-(తొలి క్రాంతి):** తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి సస్పెన్షన్ విధించిన ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనను "రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఒక చీకటి రోజు"గా అభివర్ణించారు. హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది. సభలో ప్రశ్నిస్తే సస్పెన్షన్, బయట ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులుఇది ఏ విధమైన ప్రజాస్వామ్యం?" అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా ప్రతిపక్షాన్ని అణచివేయాలని ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. "సభను సక్రమంగా నడిపించాల్సిన స్పీకర్, కాంగ్రెస్ మంత్రులు అడ్డగించినా చర్యలు తీసుకోకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకున్నారు. జగదీశ్ రెడ్డి ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు. అయినా సరే, ఆయనకు వివరణ చెప్పే అవకాశం లేకుండా సస్పెండ్ చేశారు. ఇది పూర్తిగా అన్యాయమైంది," అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. "దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 10 లక్షల దళిత బంధు పథకం ప్రవేశపెట్టింది. కానీ దళితుల హక్కుల గురించి కాంగ్రెస్ మాట్లాడడం హాస్యాస్పదం. గతంలో అంబేద్కర్‌ను ఓడించింది, బాబు జగ్జీవన్ రావును అవమానించింది కూడా కాంగ్రెస్ పార్టీయే," అని అన్నారు. "రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడుతారు. కానీ ప్రశ్నించే ప్రతిపక్షాన్ని అణిచివేయడం ప్రజాస్వామ్యమా? ఇది పూర్తిగా ఇందిరాగాంధీ కాలం నాటి ఎమర్జెన్సీ తరహా పాలన. ప్రజాస్వామ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రజలదే," అని హరీశ్ రావు పేర్కొన్నారు.





# కరవు సమస్య తీరనుంది

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గిరిజన ప్రాంతాల్లో రహదారి అభివృద్ధి, సాగునీటి వృద్ధిపై ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతుల కోసం రుణమాఫీ కింద 21 వేల కోట్లు కేటాయించామని, రైతు భరోసా నిధులు ఈ నెల చివరిలోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో జాతీయ రహదారి పనులు వేగంగా సాగుతున్నాయని, ఖమ్మం-హైదరాబాద్, సూర్యాపేట-ఖమ్మం, ఖమ్మం-రాజమండ్రి మార్గాలను త్వరలో పూర్తిచేస్తామని చెప్పారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి ప్రాధాన్యత ఇచ్చి, యాతాలకుంట టన్నెల్, సత్తుపల్లి ట్రంక్ కెనాల్ పనులు ఏడాది లోపుగా పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ సీఈ శ్రీనివాస రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం







(మొదటి పేజీ తరువాయి..)

ఖరారైంది. ఈ విషయాన్ని ఎన్నికల అధి కారి అధికారికంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుండి విజయశాంతి, అద్దంకి దయా కర్, శంకర్ నాయక్, బీఆర్ఎస్ తరఫున దాసోజు శ్రవణ్, సీపీఐ తరఫున నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. వీరి అభ్యర్థిత్వాన్ని ఎన్నికల అధికారులు ధృవీకరిం చారు. అయితే ఈ ఎన్నికల్లో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేసినప్పటికీ, నిబంధనలకు అనుగు ణంగా లేకపోవ దంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసం హరణ గడువు నేటి సాయంత్రం 5 గంటలకు ముగిసింది. గడువు ముగిసే సమయానికి ఎవరు కూడా తమ నామినేషన్లను ఉపసం హరించుకోకపోవడంతో, పోటీ లేకుండానే ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాలతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పులు చోటుచేసుకునే అవకాశముందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

# రైతు కష్టం ప్రభుత్వానికి పట్టదా?

- రైతుల ఆక్రందనపై అసెంబ్లీలో చర్చ జరపాలి
- రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల పంట నష్టానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం
- కంటికి కనపడే నీరు చేతికి అందని వరం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్, మార్చ్13-(తొలి క్రాంతి):** రాష్ట్రవ్యాప్తంగా సాగు చేసిన పంటలకు తగిన సమయంలో నీరు విడుదల చేయకపోవడంతో దాదాపు 10 లక్షల ఎకరాల మేరకు పంటలు ఎండిపోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 56 లక్షల ఎకరాల్లో వరి, 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు సాగు చేసినప్పటికీ ఆయకట్టు చివరి ప్రాంతాల్లో నీటి కొరత కారణంగా పంటలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. వర్షాభావ సమస్య లేకపోయినా, ప్రభుత్వ వైఫల్యమే రైతుల కష్టాలకు కారణమని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ ఏడాది మెరుగైన వర్షపాతం కారణంగా ప్రధాన జలాశయాలు నీటితో నిండిపోయాయని, రాష్ట్రంలో 340 టీఎంసీలకు పైగా నీటి నిల్వలు ఉన్నా సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. నీటి లభ్యతను సమర్థంగా ఉపయోగించకుండా, వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక కూడా సిద్ధం చేయకపోవడం రైతులను తీవ్రంగా దెబ్బతీసిందని ఆయన విమర్శించారు. పంటలు కోతకు రాబోయే తరుణంలో తగిన నీటి సరఫరా లేకపోవడం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆయన వివరించారు. చెరువుల్లో నీటి స్థాయి తగ్గిపోవడంతో భూగర్భ జలాల వినియోగం కూడా సమస్యగా మారిందని తెలిపారు. రైతుల కష్టాలను అసెంబ్లీలో చర్చించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 190 టీఎంసీల నీటిని వ్యవసాయానికి ఉపయోగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించే విధంగా నష్టపరిహారాన్ని ప్రకటించాలని బీజేపీ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ నేతలే చెరువుల కబ్జాదారులు

- ఎమ్మార్వో నుండి ఐఏఎస్ వరకు సక్రమంగా పని చేయండి
- మీ వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది
- మూసీ ప్రక్షాళన భవిష్యత్‌లో హైదరాబాద్‌కు రక్షణ
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, మార్చ్ 13-(తొలి క్రాంతి):** హైడ్రా ప్రాజెక్టు అమలులో బీఆర్ఎస్ నేతల హస్తం బయటపడిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలతో కలిసి గాంధీభవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, హైడ్రా చర్యల వల్ల చెరువుల కబ్జాదారుల అసలు రూపం బయటపడిందని తెలిపారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌ను 'సిటీ ఆఫ్ రాక్స్ అండ్ లేక్స్' అని వ్యవహరిస్తారు. నిజాం కాలంలో ఎన్నో చెరువులు నిర్మించారు. కానీ, ఇవి ప్రస్తుతం భూకబ్జాదారుల చేతుల్లో చిక్కిపోయాయి. 80% కబ్జాదారులు బీఆర్ఎస్ నేతలే" అని తీవ్ర ఆరోపణలు చేశారు. హైడ్రా చర్యలు వీరి అక్రమాలను బహిర్గతం చేయడంతో, అవినీతికి పాల్పడ్డ వారు గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. హైడ్రా చర్యల ఫలితంగా అధికారుల నిర్లక్ష్యంతో కేవలం ఒక్క పేదవాడి ఇల్లు తొలగించబడిందని మహేష్ గౌడ్ తెలిపారు. "ఆ ఇల్లు చెరువులోనే ఉంది. కానీ, పెద్ద కబ్జాదారుల ఇళ్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?" అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ వరద ముంపు సమస్యకు చెరువుల కబ్జాలు ప్రధాన కారణమని, మూసీ ప్రక్షాళన వల్ల నగర భద్రత పెరుగుతుందని గౌడ్ స్పష్టం చేశారు. "మూసీ వెంట నివసించే 80% మంది పునరావాసం కల్పిస్తే వెళతామని ముందుకు వచ్చారు. కానీ, బీఆర్ఎస్ నేతలు తమ అక్రమ నిర్మాణాల రక్షణ కోసమే ఆందోళన చేస్తున్నారు" అని విమర్శించారు. హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేయాలంటే, చెరువులు, నదులు శుభ్రం చేయాల్సిన అవసరం ఉందని మహేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. "మూసీ ప్రక్షాళనతో నగరం మరింత సురక్షితంగా మారుతుంది. ఇది విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుంది" అని పేర్కొన్నారు. హైడ్రా అమలులో పారదర్శకత ఉండాలని, చిన్నా పెద్ద తేడా లేకుండా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని టీపీసీసీ డిమాండ్ చేసింది.

## హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి..)



ఈ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం లాజిస్టికల్, వీసా సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సహకారం అందించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచ స్థాయిలో ప్రమోట్ చేయడానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. విదేశాంగ మంత్రి డా. జైశంకర్ తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలుస్తోందని ప్రశంసించిన ఆయన, ముఖ్యంగా హైదరాబాద్ నగరం గ్లోబల్ బిజినెస్, టెక్నాలజీ, కల్చరల్ హబ్‌గా అవతరిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో జరగబోయే అంతర్జాతీయ ఈవెంట్ల కోసం అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. వీరిలో మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి, భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అన్నంనేని కృష్ణకుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## కేసిఆర్‌కు దమ్ముంటే అసెంబ్లీలో చర్చలకు రావాలి

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్ర మంత్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఇతర రాష్ట్రాల కేంద్ర మంత్రులు తమ రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తుంటే, కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన మద్దతును తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా మారిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. గత 10 ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఏ విధమైన ప్రభావశీలమైన విధానాన్ని తీసుకురాలేదని విమర్శించారు. తానే ఎన్నో కీలక పాలసీలు అమలు చేశానని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.1 శాతానికి తగ్గించామని, 2.2 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించామని సీఎం చెప్పారు. పన్ను వసూళ్ల పరంగా తెలంగాణ ముందంజలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నా, ప్రజలు కష్టాల్లో ఉన్నా, బీఆర్ఎస్ నేతలు ఎలాంటి బాధ్యత తీసుకోకుండా ఆనందం చేసుకుంటున్నారని సీఎం ఆరోపించారు. ప్రజాసమస్యలపై తీవ్రంగా స్పందించాల్సిన అవసరం ఉందని సూచించారు.

## తెలంగాణ కేసీఆర్ సొత్తు కాదు

(మొదటి పేజీ తరువాయి..)

అందుకే ఉద్యమ నాయకులను అణచివేస్తున్నారని అన్నారు. బీజేపీలో గౌరవం లేదని ఆ కారణంగానే తాను ఆ పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందని వెల్లడించారు. "తెలంగాణ కోసం నిజంగా పోరాడిన నాయకులను గౌరవించాలి. బీజేపీకి తెలంగాణ ప్రజలు మళ్లీ బలి కావొద్దు" అని విజయశాంతి హెచ్చరించారు.



# మీకు కేసీఆర్ ఇదే నేర్పించారా?

- జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు బాధాకరం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యవహారశైలి తప్పు
- పెద్దల సభలో ఇలాంటి తీరును ఎలా సహించగలం?
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చ్ 13-(తొలి క్రాంతి):** శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర నిరసనకు కారణమయ్యాయి. ఈ ఘటనపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభాపతిపై చేసిన అసభ్య వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పేటుతో సమానం అని ఆయన అన్నారు. శాసన సభ సమావేశాల్లో జగదీష్ రెడ్డి వ్యవహార శైలిని ఖండిస్తూ భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "సభాపతిగా మీరు కేవలం పెద్ద మనిషిగా కూర్చున్నారు కానీ ఈ సభ మీ సొంతం కాదన్నట్టుగా మాట్లాడటం చరిత్రలో ఎన్నడూ జరగలేదు. ఇది ప్రజాస్వామ్యానికి అవమానం," అని అన్నారు. ఈ వ్యవహారంపై ఎథిక్స్ కమిటీకి నివేదించి, వారి సూచన మేరకు తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. భట్టి విక్రమార్క తన ప్రసంగంలో బీఆర్ఎస్ ఎల్పీ సమావేశాన్ని ప్రస్తావిస్తూ, "కేసీఆర్ ఈ రకమైన రాజకీయాలను నేర్పించారా? సభా సాంప్రదాయాలను దిగజార్చేలా మీ వ్యాఖ్యలు ఉండటమే కాక, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేస్తున్నారు," అని మండిపడ్డారు. ప్రజాప్రతినిధిగా ఉన్న ఒకరు, సభా అధ్యక్షుడిని అవమానించడాన్ని ప్రజాస్వామ్యం ఎలా అంగీకరిస్తుందో అని ప్రశ్నించారు. ఈ పరిణామంపై అసెంబ్లీలో ఇతర సభ్యులు కూడా ముక్తకంఠంతో స్పందించారు. "పెద్దల సభలో ఇలాంటి తీరును ఎలా సహించగలం? సభా గౌరవాన్ని కాపాడేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవాలి," అంటూ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరికొందరు సభ్యులు "మూడ్ ఆఫ్ ది హౌస్" ప్రకారం జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. "పార్లమెంటరీ వ్యవస్థ పరువు కాపాడేందుకు తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవాలి. సభాసాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అర్థమయ్యేలా కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది," అని అన్నారు.



## కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందడి

**ఘనంగా జన్మదిన వేడుకలు**
**మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి**

**అశ్వారావుపేట మార్చ్13(తొలి క్రాంతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట గ్రామంలోని స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి హర్షాతిరేకంగా వేడుకలు జరిపినట్లు మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంక ప్రసాద్, తాడేపల్లి రవి, పేరాయగూడెం పార్టీ అధ్యక్షుడు చిప్పానపల్లి బాజరయ్య, యువజన విభాగం అధ్యక్షులు మోటూరి మోహన్, కలకోటి సత్యనారాయణ, సోమాని రమేష్, నక్కా రాంబాబు, అరేపల్లి గోవింద్, వెంకటేష్, తగరం హరిక్రిష్ణ, హుస్సేన్, చరణ్, కోటి, కృష్ణ, నాగు తదితరులు పాల్గొన్నారు. కవిత సేవలను కొనియాడుతూ, ఆమె మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆనందోత్సాహాలతో వేడుకలను నిర్వహించారు.

## మందులు శస్త్ర చికిత్స సామగ్రి టెండర్లు

**మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్**

**ఖమ్మం, మార్చి 13 (తొలి క్రాంతి):** ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అవసరమైన మందులు, శస్త్ర చికిత్సకు సంబంధించిన వినియోగ సామగ్రి ప్రయోగశాల రసాయనాలు కారకాలు ఆర్థో ఇంప్లా ంట్లు క్యాత్-ల్యాబ్ ఇంప్లాంట్లు తదితర అవ సరాలకు సంబంధించి రెండేళ్ల కాలపరిమితితో టెండర్లు కోరుతున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలి పారు. అర్హత కలిగిన ఏజెన్సీలు టెండర్ ఫారా లను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూ పరింటెండెంట్ పేరున రూ. 10,000 డిమా ండ్ డ్రాఫ్ట్ / బ్యాంకర్స్ చెక్ రూపంలో చెల్లించి, మార్చి 20 లోగా కార్యాలయపు పని వేళల్లో పొందవచ్చు. పూర్తి చేసిన టెండర్ ఫారాలను ఏప్రిల్ 11 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాల్సిందిగా ఆయన సూచించారు.



## నెల్లికంటి సత్యానికి బీసీ హక్కుల సాధన సమితి సన్మానం


**హైదరాబాద్, మార్చి 13 తొలి క్రాంతి:** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సిపిఐ నేత నెల్లికంటి సత్యాన్ని బీసీ హక్కుల సాధన సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు మాట్లాడుతూ, నల్లగొండ జిల్లాలో పార్టీ నేతకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం కమ్యూనిస్టు ఉద్యమానికి ఊతమివ్వడమేనని, పార్టీ పూర్వ వైభవం తిరిగి వస్తుందనే నమ్మకం కలిగించిందన్నారు. ప్రజా సమస్యలపై శాసనసభ, మండలిలో గళం వినిపించే అవకాశాన్ని కల్పించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించాలని, గ్రామీణ అభివృద్ధి కోసం క మ్యూనిస్టులే పోరాడతారని చెప్పారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్లెం కృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ పాల్గొన్నారు.

## యువత మేలుకో..

- చదువుతోనే వ్యక్తిగత అభివృద్ధి కుటుంబానికి భరోసా
- చెడు వ్యసనాలు యువత భవిష్యత్తును నాశనం
- యువత కష్టపడితేనే దేశం వెలుగొందుతుంది

# భవిష్యత్తును నిర్మించుకో!

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో మార్చ్13(తొలి క్రాంతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువత చదువు ఉద్యోగ అవకాశాలపై దృష్టి పెడుతూ సమాజంలో గౌరవప్రదమైన స్థాయిని సాధించాలని మేధావులు పెద్దలు సూచిస్తున్నారు. యువత మాత్రమే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగలదన్న నమ్మకంతో, మేధావి వర్గం వారికి పలు కీలక సూచనలు అందిస్తోంది. ముఖ్యంగా, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉత్తమమైన విద్యను అభ్యసించి, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరుతున్నారు. విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా, ఒక కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే గొప్ప ఆయుధం. యువత చదువును నిర్లక్ష్యం చేయకుండా, సమర్థవంతమైన పద్ధతుల్లో విద్యను అభ్యసించి, మంచి ఉద్యోగాలను సాధించాలి. మంచి ఉద్యోగం సాధించడం ద్వారా కుటుంబ అభివృద్ధికి తోడ్పడాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యపై ఉన్న అస్పష్టతను తొలగించి, యువతకు విద్యపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా మాత్రమే కుటుంబాల స్థాయిని పెంచుకోవచ్చని పెద్దలు సూచిస్తున్నారు. ఈ రోజుల్లో యువత మద్యం, మత్తుపదార్థాలు, ఇతర చెడు అలవాట్ల బారిన పడుతున్నారని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యువత చెడు స్నేహితుల ప్రభావానికి గురికాకుండా, భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు.




ఒకసారి మద్యం లేదా మత్తు పదార్థాలకు బానిసగా మారితే, వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు. చదువు పట్ల నిర్లక్ష్యం, చెడు అలవాట్ల ప్రభావం వల్ల యువత అర్థవంతమైన జీవితాన్ని కోల్పోతున్నారు. ఇది కుటుంబాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పెద్దలు పేర్కొన్నారు. అందుకే, యువత చెడు అలవాట్లను వదిలి, చదువును ప్రధాన ఆయుధంగా మార్చుకోవాలని సూచిస్తున్నారు.

### ఉద్యోగాల కోసం కృషి ఆర్థిక స్వావలంబనకు మార్గం

ఈ రోజుల్లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నా, యువత సరైన దిశలో కృషి చేయకపోవడం వల్ల చాలా మంది నిరుద్యోగంగా మారుతున్నారు. యువత నిరుద్యోగాన్ని తగ్గించాలంటే, ముందుగా విద్యా ప్రమాణాలను పెంచుకోవాలి. మెరుగైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవాలి. ఐటీ, మెడికల్, ఇంజినీరింగ్, వ్యవసాయం, ఫైనాన్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి వివిధ రంగాల్లో అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. యువత ఈ అవకాశాలను అర్థం చేసుకుని, తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లాలి. మంచి ఉద్యోగం సాధించడం ద్వారా, కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టడం సులభమవుతుంది.

**"యువత మేలుకో-బంగారు భవిష్యత్తును నిర్మించుకో!"**

సమాజంలో యువత పాత్ర ఎంతో కీలకం. దేశ అభివృద్ధికి యువతనే ప్రధాన శక్తిగా పరిగణిస్తున్నారు. అందుకే, ప్రతి యువకుడు తాను ఏ రంగంలోనైనా విజయం సాధించాలని, దేశాభివృద్ధిలో భాగస్వామిగా మారాలని పెద్దలు సూచిస్తున్నారు. "చదువు కోసం పోరాడండి, చెడు అలవాట్లకు దూరంగా ఉండండి, కుటుంబ భవిష్యత్తును మెరుగుపరిచే దిశగా కృషి చేయండి" అని పెద్దలు, మేధావులు, విద్యావేత్తలు యువతకు సందేశమిస్తున్నారు.

### కుటుంబ భవిష్యత్తు యువత చేతుల్లోనే

ఒక కుటుంబం అభివృద్ధి చెందాలంటే, అందులోని యువత మాత్రమే కీలక భూమిక పోషించగలదు. చదువు, నైపుణ్యాలు, సత్ఫలి తాలను సాధించడం ద్వారా, కుటుంబాన్ని మెరుగుపరచవచ్చు. చదువు ప్రాముఖ్యతను గుర్తించకపోతే, కుటుంబ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి చదువులు చదివి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నారు. వారు పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చడానికి యువత పూర్తిగా సమయాన్ని వినియోగించుకోవాలి. యువత విజయపథంలో నడిచినప్పుడే, కుటుం బాలు బలపడతాయి.

## ప్రభుత్వాల నిర్లక్ష్యమే రైతులకు శాపం

- పెదవాగు ప్రాజెక్టు మరమ్మతులు ఎప్పుడెప్పుడో
- 17న ట్రైబల్ కమిషనర్ పరిశీలన: మాజీ మంత్రి జలగం ప్రసాదరావు



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 13 (తొలి క్రాంతి):** ప్రాజెక్టులు పూర్తిగా అమలు కాకపోవడం వల్ల వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల నిల్వ సమస్యలు గిరిజన రైతుల పరిస్థితిని సమీక్షించేందుకు ఈనెల 17వ తేదీన ట్రైబల్ కమిషనర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రానున్నట్లు తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గంలోని పలు మండలాలు గ్రామాలను సందర్శించిన జలగం ప్రసాదరావు, రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా కావడి గుండ్ల, పండు వారి గూడెం, అనంతారం, గాండ్ల గూడెం, గుమ్మడవల్లి, పెదవాగు ప్రాజెక్టు పరిసర గ్రామాలు వంటి ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించారు. రైతులు ప్రస్తుతం సాగు నీరు అందక తమ పంటలు నాశనమవుతున్నాయని, ప్రాజెక్టుల మరమ్మతులు, పూర్తి పనులు ఆలస్యం కావడంతో తమ జీవనాధారం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన రైతులతో పాటు ఇతర రైతులు కూడా భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను మాజీ మంత్రికి వివరించారు. పెదవాగు ప్రాజెక్టు నిలిచిపోవడం, సీతయ్య గూడెం గండ్లు పడటంతో వేలాది మంది రైతులు సాగు నీటి కొరతతో పంటలు వేయలేని పరిస్థితి ఏర్పడిందని జలగం ప్రసాదరావు అన్నారు. "రైతుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. పంటలకు నీరు లేక రైతులు లబోదిబోమంటున్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కలుగజేసుకోవాలి" అని హితవు పలికారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించి, నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు అందుబాటులోకి తేవాలని, ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, మార్చి 13 తొలి క్రాంతి:** హోలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేసిన నామ నాగేశ్వరరావు, హోలీ పండుగ దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను ఐక్యంగా ఉంచే ప్రత్యేకమైన వేడుకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆనందం, ఉత్సాహం వెల్లివిరిసే ఈ పండుగ సామరస్యం, స్నేహభావానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే, పర్యావరణ హిత హోలీ జరుపుకోవాలని ప్రజలను కోరారు. రసాయనములతో కలుషితమైన రంగుల స్థానంలో సహజమైన రంగులను వినియోగించాలని సూచించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందభరిత జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ, మరోసారి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల అభివృద్ధే లక్ష్యం

- నాణ్యమైన భోజనం-నిధుల వినియోగంపై ప్రత్యేక దృష్టి
- ప్రతినెల ప్రభుత్వ పాఠశాలల సందర్శన
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు
- కొత్తగూడెం ఎంఈఓ




**భద్రాద్రి కొత్తగూడెం (తొలి క్రాంతి):** విద్యార్థుల శ్రేయస్సు, ఉత్తమ విద్యా ప్రమాణాల పెంపునే లక్ష్యంగా ప్రతి నెల కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, విద్యా ప్రగతిని సమీక్షిస్తామని ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ పేర్కొన్నారు. గురువారం ఆయన పలు పాఠశాలలను తనిఖీ చేసి పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెంపుపై నిరంతరం అవగాహన పెంచుతూ ముందుకెళ్లాలని తెలిపారు. మధ్యాహ్న భోజన నాణ్యతను మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేక మెనూతో భోజనం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వంటగదిని పరిశీలించడం, ఆహార పదార్థాల గుణాత్మకతను నిర్ధారించడం ద్వారా విద్యార్థులకు ఉత్తమ ఆహారం అందించడమే లక్ష్యమని అన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయుల సహకారం అవసరమని, అందుకు అనుగుణంగా వారికి మార్గదర్శక సూచనలు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేసి వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యా అభివృద్ధికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని డాక్టర్ ప్రభుదయాల్ సూచించారు.

## రూ. 25.41 కోట్లతో పునరాభివృద్ధి

**ఖమ్మం మార్చ్13(తొలి క్రాంతి):** ఖమ్మం రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ. 25.41 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు. ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో వేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. భారతీయ రైల్వే ప్రయాణీకులకు అత్యాధునిక సౌకర్యాలు అందించేందుకు 40 స్టేషన్లను రూ. 2,737 కోట్లతో అభివృద్ధి చేయనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2023, 2024లో ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. 19వ శతాబ్దంలో నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే కింద ప్రారంభమైన ఖమ్మం స్టేషన్, ఢిల్లీ-చెన్నై, హైదరాబాద్-విజయవాడ రైల్వే మార్గాల కూడలిలో వ్యూహాత్మకంగా ఉంది. ఇది 83 రైళ్లకు నిలయం కాగా, రోజుకు 12,988 మంది ప్రయాణీకులు దీనిని ఉపయోగిస్తున్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు, ఎయిర్ కండిషన్డ్ వెయిటింగ్ హాల్స్, రిటైరింగ్ గదుల నిర్మాణం, ప్లాట్‌ఫారమ్ మెరుగుదలలు, అద నపు కప్పు, ప్రవేశ ద్వారం అభివృద్ధి, పచ్చ దనం పెంపు, కళా, సాంస్కృతిక చిత్రాలు, మా ర్గదర్శక బోర్డులు ఇప్పటివరకు 45% పైగా ప నులు పూర్తయ్యాయి, మిగతా పనులు రాబోయే నెలల్లో పూర్తవుతాయని అధికారులు తెలిపారు.



## రంజాన్ ఉపవాసం లక్ష్యం

**భద్రాద్రి కొత్తగూడెం, తొలి క్రాంతి:** భద్రాద్రి కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి పాల్గొన్నారు. రంజాన్ ఉపవాస లక్ష్యం క్రమశిక్షణ, సహనం, దాతృత్వమని, ఇస్లాం మూలస్తంభాలలో జకాత్ కీలకమని వారు పేర్కొన్నారు. సంపన్న ముస్లింలు తమ సంపాదనలో 2.5% జకాత్ చెల్లించడం ద్వారా నిరుపేదలకు సహాయపడతారని, ఖురాన్ రంజాన్ నెలలో అవతరించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో మసీదు నిర్వాహకులు ఎండీ జమాల్, ఫరీద్, ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల హక్కులు పరిరక్షించాలి

**పాల్వంచ, మార్చి 13 తొలి క్రాంతి:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 6,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌ను విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించిన సందర్భంగా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగక్రిష్ణ, బయ్య అభిమన్యు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించి, మధ్యాహ్న భోజనం పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని, డైట్ చార్జీలను పెంచాలని సూచించారు. అదనంగా, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించి, జిల్లా కేంద్రంలో న్యాయ విద్య కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు భవ్యశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ వడ్డీ వ్యాపారం

## అక్రమ వడ్డీ వ్యాపారం వికృత రూపం బీభత్సం





**అశ్వారావుపేట ప్రతినిధి మార్చి13(తొలి క్రాంతి):**

ప్రజలను ఆర్థికంగా దోచుకునే వడ్డీ మాఫియా అడ్డు అదుపు లేకుండా రెచ్చిపోతోంది. లైసెన్సులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారాలను నడుపుతూ సామాన్య ప్రజల ను దోచేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కో సం వెళ్లినవారు ఈ వడ్డీ వ్యాపారుల చేతుల్లో కటకటాల జీవితం అనుభవిస్తున్నారు. వడ్డీ వ్యాపారులు 100 రూపా యలకు 3 నుండి 10 రూపాయల వరకు వడ్డీ వసూలు చేస్తూ సామాన్యులను మోసగిస్తున్న తీరు కలవరపాటు కలిగిస్తోంది. అక్రమ వడ్డీ వ్యాపారం పట్టణాల కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ బలంగా చోటు చేసుకుంది. భద్రా ద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట మండలంలోని అనేక గ్రామాల్లో వడ్డీ వ్యాపారులు అమాయక గిరిజ నులను లక్ష్యంగా చేసుకుని దోచుకుంటున్నారు. అధిక వడ్డీ

- బానిసలుగా మారుతున్న అమాయకులు
- ప్రభుత్వ నియంత్రణ లేకుండా ప్రజలను దోచుకుంటున్న వడ్డీ మాఫియా
- రాజకీయ అండదండలతో రెచ్చిపోతున్న వడ్డీ దందాగాళ్లు
- ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి: బాధితుల విజ్ఞప్తి

రేట్లతో అప్పులిచ్చి తిరిగి కట్టలేకపోతే భూములు, మోటార్ వాహనాలు, పశువులు, బంగారం తాకట్టు పేరి ట దోపిడీ చేస్తున్నారు. గ్రామాల్లో గిరిజనులు తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నా, ఈ వడ్డీ వ్యా పారుల పంజా వీరిని మరింత అప్పుల ఊబిలోకి నెట్టేస్తోం ది. ఇటీవల ఈ అక్రమ వ్యాపారం మరింత పెరగడానికి ముఖ్యమైన కారణం రాజకీయ అండదండలే అని స్థాని కులు ఆరోపిస్తున్నారు. వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకో వాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే అభిప్రాయం బలపడుతోంది. ఎవరైనా వీరి అక్రమ దందాలను ప్రశ్నిస్తే బెదిరింపులకు దాడులకు గురిచేస్తు న్నారని బాధితులు వాపోతున్నారు. ఈ దందాలో పలు రాజకీయ నేతల ప్ర మేయం ఉన్న కారణంగా వడ్డీ వ్యా పారులపై ఎలాంటి చ ర్యలు తీసుకోలేకపోతున్నారని ప్రజల్లో అసంతృప్తి వ్యక్త మవుతోంది. వడ్డీ వ్యాపారం ద్వారా కోట్ల రూపాయలు దండుకుంటున్నప్పటికీ ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా టాక్స్ చెల్లించకుండా అక్రమంగా లాభపడుతు న్నారు. అధికారుల మౌనంతో ఈ వ్యాపారం రోజురో జుకు విస్తరిస్తోంది. అత్యధిక వడ్డీ భారం అస మానమైన రుణ వ్యవస్థ కారణంగా గిరిజనులు తీవ్ర ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఒకసారి వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తీసుకుంటే, అది తిరిగి కట్టేలోపు ఆర్థిక బానిసలుగా మా రిపోతున్నారు. కొంతమంది తమ ఆస్తులను కోల్పోయి, సొంత గడప వదిలి వెళ్లిపోవాల్సిన పరిస్థితుల్లో ఉన్నారు. వడ్డీ మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుల పట్ల సహానుభూతితో ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. లైసెన్సుల లేని వడ్డీ వ్యాపారాలను గుర్తించి, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, ప్రజలు పోరాటానికి సిద్ధం అవ్వాల్సిన పరిస్థితి ఉంది!



## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

**మణుగూరు, తొలి క్రాంతి:**

మణుగూరు ఏరియాలో టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ, జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ పిలుపు మేరకు 100 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడంతో పాటు వృద్ధాశ్రమ మహిళలకు చీరలు అందజేశారు. బాల వెలుగు పాఠశాలలో అనాథ పిల్లలతో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. జయశంకర్ సార్ టి బి జి కె యస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టి బి జి కె యస్ నేతలు కవిత సేవలను ప్రశంసిస్తూ, సింగరేణి కార్మికుల సంక్షేమానికి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి బి జి కె యస్ నాయకులు ఇజ్రాయిల్, బంగారి పవన్ కుమార్, ముకేశ్, కోన వెంకటేష్, పద్దం శ్రీనివాస్, వినోద్, కటారి ప్రసాద్, నాగరాజు, రేవన్, బి ఆర్ యస్ నాయకులు ఎనిక ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణపై సమావేశాలు పూర్తి చేయాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి

**హైదరాబాద్, మార్చి 13 తొలి క్రాంతి:**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించిన ఆయన, 18 ఏళ్లు పూర్తయిన ప్రతి పౌరుడి ఓటు నమోదు తప్పనిసరి అని, ఓటర్ల జాబితా ప్రతి మూడు నెలలకు ఒకసారి అప్‌డేట్ చేయాలని సూచించారు. సమావేశ మినిట్స్ మరియు ఇతర వివరాలను మార్చి 27లోపు ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఏంఆర్ఓలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఫారం 6, 7, 8ల ద్వారా ఓటు నమోదు, మార్పులు, రద్దుల ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## సమాన అవకాశాలే నిజమైన అభివృద్ధి

- మహిళల, పిల్లల అభివృద్ధి, ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో మార్చ్13(తొలి క్రాంతి):**

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలు, పిల్లలు, ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించారు. ఇంట్లో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను పెంచాలని, వారి విద్య, కెరీర్ అభివృద్ధికి ప్రోత్సహించాలని సూచించారు. బాలల సదనంలో ఉన్న పిల్లలతో కలెక్టర్ ముచ్చటించి, వారి అభివృద్ధికి అటవీ క్యాంప్, హైదరాబాద్ పర్యటనల వంటి కార్యక్రమాలను ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, బాలల కోసం కంప్యూటర్ విద్య అందుబాటులోకి తేవాలని సూచించారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ అందించిన అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సంధర్భంగా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కవిత అండ

- ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు
- కాపుకృష్ణ,మాజీ మునిసిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 13 తొలి క్రాంతి:**

టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ సమన్వయంతో జ్యోతి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, మాజీ మునిసిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాపుకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సంక్షేమానికి కల్వకుంట్ల కవిత టీఆర్ఎస్ ప్రభుత్వం కీలక భూమిక వహించిందని తెలిపారు. ముఖ్యంగా, 2014కి ముందు మెడికల్ అన్ఫిట్ కారణంగా 3200 మంది డిపెండెంట్ ఉద్యోగాలు పొందలేకపోయినా, టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క సంవత్సరంలోనే వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. కారుణ్య నియామకం ద్వారా 15,000కు పైగా ఉద్యోగాలు, ఎక్స్టర్నల్ నియామకం ద్వారా 5,000 ఉద్యోగ అవకాశాలు కల్పించబడినట్లు వివరించారు. అదనంగా, కార్మికుల కోసం 10 లక్షల రుణంపై వడ్డీ రీయింబర్స్‌మెంట్, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడంలో కవిత విశేష కృషి చేసినట్లు తెలిపారు. కాపు సీతా లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు 33% రిజర్వేషన్ అమలుకు కల్వకుంట్ల కవిత నిరంతరం పోరాడుతూ, ఢిల్లీ వరకు వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారని పేర్కొన్నారు. బీసీలకు 46% రిజర్వేషన్ కోసం మూడు బిల్లుల కోసం పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, తిరుపతి, శివకుమార్, ఫిట్ సెక్రటరీ సూర్యనారాయణ, కరాటే శ్రీనివాస్, బాబ్ జానీ, శ్రీకాంత్, పూర్ణ, అశోక్ వేణు గోపాల్, రుక్మంగాధర్ రావు, సుందర్, అరుణ్, జెన్నీ తదితరులు పాల్గొన్నారు.




## టిఎస్టిటిఎఫ్ ఇల్లందు మండల కమిటీ ఏర్పాటు

**ఇల్లందు, మార్చి 13 తొలి క్రాంతి :**

టి ఎస్ టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మోహన్ రాథోడ్ అధ్యక్షతన ఇల్లందు మండల కమిటీని ఇల్లందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి, కరువు భత్యాన్ని తక్షణమే ప్రకటించాలని, పేరుకుపోయిన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఐటిడిఏ ఆశ్రమ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు, భాషా పండితుల పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలి, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేలో పనిచేసిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం, సీసీఎల్ మంజూరు చేయాలి. ఏజెన్సీ ప్రాంతంలో అనుభవం లేని ఉపాధ్యాయుల నియామకాన్ని వారి ఉద్యోగ ప్రారంభ తేదీ నుండి పరిగణనలోకి తీసుకుని పదోన్నతులు కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ అనంతరం ఇల్లందు మండల కమిటీ అధ్యక్షులుగా రాజు, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ శ్రీనివాస్ ఎన్నుకోబడారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి టివిఆర్ ఎం స్వామి, రాష్ట్ర సహా అధ్యక్షులు లావుడియా రామదాస్, రాష్ట్ర కోశాధికారి శ్యామ్లాల్, రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్యా నాయక్, కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







## విద్యా రంగంలో కొత్త ఒరవడి

### ఘనంగా అశ్వారావుపేట పాఠశాల సముదాయ వార్షికోత్సవం నిర్వహింపు





**అశ్వారావుపేట, మార్చి 13 తొలి క్రాంతి:**

అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుక స్థానిక ప్రాథమిక పాఠశాల వేదికగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. హరిత అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి పి. ప్రసా దరావు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు ఇతర సహాయ కార్యకలాపాలు కూడా సమానంగా ప్రాధాన్యత కలిగి ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయుల కృషి, సమయపాలన, నిబద్ధత అశ్వారావుపేట కాంప్లెక్స్‌ను ప్రత్యేకంగా నిలిపాయని ఆయన ప్రశంసించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యురాలు హరిత మాట్లాడుతూ, ఉపాధ్యాయులంతా ఏకతాటిపై, సమన్వయంతో పనిచేయడం వల్లనే ఇక్కడ విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. నారాయణపురం కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలు పద్మావతి, అచ్యుతాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు షాహినా బేగం, ఉపాధ్యా యులు కొండలరావు, వీరేశ్వరరావులు మాట్లాడుతూ, అశ్వారావుపేట కాంప్లెక్స్ వివిధ కార్యక్రమాల ద్వారా తన ప్రత్యేకతను చాటుకుంటోందని అన్నారు. ఈ సందర్భంగా మండలస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన నందమూరినగర్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. సి.ఆర్.పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యుల సంపాదకత్వంలో రూపొందించిన విద్యార్థుల రచనల సంకలనం "సృజనకిరణం" 4వ సంచికను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సందడి కలిగించాయి. ఈ వేడుకలో కాంప్లెక్స్ కార్యదర్శి సత్యనారాయణ, సిఆర్పి ప్రభాకరాచార్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వడ్డెరంగాపురం పాఠశాలలో హోలీ ఉత్సాహం

**అశ్వారావుపేట, మార్చి 13 తొలి క్రాంతి:**

అశ్వారావుపేట మండలం, గుమ్మడవల్లి కాంప్లెక్స్ పరిధిలోని పిఎస్ వడ్డెరంగాపురం పాఠశాలలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ షఫీయా ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగుల హోలీని ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హోలీ పండుగ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ముందస్తుగా హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కుంకుమ జల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు హర్షోల్లాసంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దాసోజుకు హృదయపూర్వక శుభాకాంక్షలు

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**హైదరాబాద్, మార్చి 13 తొలి క్రాంతి:**

తెలంగాణ శాసనమండలికి నూతనంగా ఎన్నికైన డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్‌కు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం గురువారం సాయంత్రం శ్రవణ్ తెలంగాణ భవన్ చేరుకున్న సందర్భంగా, ఎంపీ రవిచంద్ర ఆయన్ను ఆలింగనం చేసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు రాష్ట్ర రాజకీయ పరిణామాలపై చర్చించుకున్నారు. శ్రవణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశా నిర్దేశం జరుగుతుందని ఎంపీ రవిచంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు.